
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 148 | కర్నూలు | మంగళవారం జూన్ 24, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు

**సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం**
**నూతన పాలసీ ద్వారా 50 నుంచి లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం**
**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి,జూన్23((శ్రీచక్ర) :రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా ప్రయత్నించాలన్నారు. సోమవారం సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై ముఖ్యమంత్రి సమీక్షించారు. నూతనంగా తీసుకువచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశిరచారు. ఆపరేషన్ సింధూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతో పాటు... వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించి భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని... ఈ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీ దోహదపడాలని సీఎం అన్నారు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా బెంచ్‌మార్క్ :మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. 'ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాలి. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలి. అలాగే విలువ జోడింపు జరగాలి. మార్కెటింగ్-బ్రాండింగ్ ముఖ్యం. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాంతాలవారీగా డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు :విశాఖపట్నం-శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్.... జగ్గయ్యపేట-దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు.... కర్నూలు-ఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ... లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్.... పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థలు జాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27 లక్షల కోట్లు ఉండగా, ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయి. 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్ రంగం నుంచి వస్తున్నాయి. మిగిలిన 7 శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్‌లో 23 సంస్థలు, రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించింది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్య-పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

**చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**
**ఇంకొల్లులో డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేశ్**






బాపట్ల,జూన్23(శ్రీచక్ర) నాణ్యమైన విద్య, ఉపాధి కల్పించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని వ్యాఖ్యానించారు. సోమవారం బాపట్ల జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఇంకొల్లు వద్ద డీవీఆర్ సైనిక్ స్కూల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడారు. గురువులు దేవుడితో సమానమని.. అందరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పహల్గామ్‌లో అన్యాయంగా భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ టెర్రరిస్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. సైనికులను జాగ్రత్తగా చూసుకుని వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మనకు పరీక్షలు పెట్టే దేవుడే.. వాటిని జయించే శక్తిని కూడా ఇస్తారని చెప్పుకొచ్చారు. తెలుగుదేశం 20 సంవత్సరాల పాటు మంగళగిరిలో గెలవలేదని అన్నారు. తాను కూడా మంగళగిరిలో మొదటిసారి పోటీ చేసి ఓడిపోయానని... ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తాను ఓడిపోయినప్పుడు ఎందరో హేళన చేశారని.. కానీ తాను బాధపడలేదు... గెలిచి చూపించానని ఉద్ఘాటించారు. ఎవరూ నిరుత్సాహపడొద్దు.. విజయం సాధించి చూపించాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలను తీసుకువచ్చిందని నారా లోకేశ్ అన్నారు. ఇంకొల్లులోని గంగవరం రహదారిలోని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు నిర్మించిన డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లోకేశ్ ప్రారంభించారు. విలువలతో కూడిన విద్యను అందించడం కోసమే ఈ సైనిక్ స్కూల్ ప్రారంభించినట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవరుచుకోవాలని సూచించారు. 'ఏపీకి పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు పెట్టుబడులు తీసుకువస్తున్నారు. రాబోయే కాలంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావశాలు కల్పిస్తాం. అన్ని రంగాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు సాంబశివరావు, ఎంఎం కొండయ్య యాదవ్, నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

**గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ**
**కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్**
**రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్**





న్యూఢిల్లీ,జూన్ 23(శ్రీచక్ర) : గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్నప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు.పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజీవ్రాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు.


# అఖండగోదావరికి 26న శంకుస్థాపన

**టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

అమరావతి,జూన్ 23(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం నేపథ్యంలో జూన్ 26న అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈనెల 26న అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షకావత్, ఎంపీ పురంధేశ్వరి పాల్గొన్నారని అయన తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. 97 కోట్ల 44 లక్షల రూపాయల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్ట్రాన్ని మరింత పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ నిధులు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరయ్యాయి. ఈ రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు వంటి ఇతర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు శరవేంగంగా జరగనున్నాయి.

# సుపరిపాలనలో తొలిడుగు వేశాం

**ఏడాదిలోనే ఎన్నో విజయాలు సాధించాం**
**డీఎస్సీ ద్వారా 16,300 పోస్టులు భర్తీ**
**కేంద్ర సహకారంలో పలు పథకాల అమలు**
**ఐదేళ్ల వైకాపా అప్పులకుప్ప చేసింది**
**ఉద్యోగుల సహకారంతో స్వర్ణాంధ్ర సాధ్యమే**
**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి లోకేశ్**



అమరావతి,జూన్ 23((శ్రీచక్ర) సుపరిపాలనలో తొలిడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.గత ఏడాది జరిగిన ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలనేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. వైకాపా హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం అమరావతిలో సదస్సు నిర్వహించింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో వారు మీ దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు గత పాలకుల అహంకారం, అరాచకంతో 151 - 11 అయ్యిందని గుర్తుపెట్టుకోవాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. కేంద్ర సాయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు.

# దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

**మోడీ నాయకత్వంలో సమగ్రాభివృద్ధి: పురందేశ్వరి**

అమరావతి,జూన్ 23((శ్రీచక్ర) : దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. మోడీ నేతృత్వంలో దేశం అద్భుతమైన పురోగతి సాధించిందని అన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో నిర్వహిస్తున్న 'సుపరిపాలన-తొలి అడుగు' సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం దేశంలోని 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సేవలందిస్తోందని చెప్పారు. జీవన్‌జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ నీటిసరఫరా చేస్తున్నామని వివరించారు. కొవిడ్ సమయంలో కేంద్రం అనేక ముందుజాగ్రత్త చర్యలు తీసుకుందని చెప్పారు. కాశ్మీర్‌లో ఉగ్రచర్యలకు దీటుగా పాక్‌కు సమాధానం ఇచ్చిన ఘనత మోడీదని అన్నారు. 'సుపరిపాలన - తొలి అడుగు' సదస్సుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



# సంపాదకీయం

## చమురు కష్టాలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేలియా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యుచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు చారిత్రాత్మకం

### ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేసాం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.






రామచంద్రపురం , జూన్ 23 (శ్రీచక్ర)కూటమి ఏడాది పాలన ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇదే స్ఫూర్తితో ప్రజా రంజక పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఏడాది పాలనపై అమరావతిలో ఏర్పాటుచేసిన తొలి అడుగు సదస్సులో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి ఎంపీ పురంధరేశ్వరి, మంత్రి లోకేష్. హాజరైన మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు. ఈ సదస్సుకు హాజరైన వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు. ఏడాది సంక్షేమంపై సమీక్ష, అభివృద్ధిపై అవలోకనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరగనుందని అన్నారు. మొదటి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరించి రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ కార్యక్రమం జరగనుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై "సుపరిపాలనలో తొలి అడుగు" సమావేశం భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

**(పి.జి.ఆర్.ఎస్).నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 17 అర్జీల స్వీకరణ. – అడిషనల్ ఎస్పి వి.భీమారావు**







భీమవరం జూన్ 23 శ్రీ చక్ర.ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఆదేశానుసారం సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/ అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 17 అర్జీలను అదనపు ఎస్పీ స్వీకరించారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**ఆశయాలను పూర్తి చేస్తున్న నరేంద్ర మోదీ:బీజేపీ రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్.**



శ్రీకాళహస్తి,జూన్23(శ్రీచక్ర):శ్రీకాళహస్తి నందు గల ఎన్ వి ఎస్ కళ్యాణ మండపం నందు శ్రీకాళహస్తి రూరల్ మండలం, శ్రీకాళహస్తి పట్టణం,తొట్టంబేడు మండలాల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో "నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన" లో అందించిన సంక్షేమ పథకాలను గురించి మరియు జన సంఘ్ వ్యవస్థాపకుడు "శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి" కార్యక్రమాలను బిజెపి నేత రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ గారు, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప,కండ్రిగ ఉమా ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలువేసి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ...దేశం కోసం ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. "ఒకే ప్రధాని.. ఒకే జెండా.. ఒకే చట్టం" అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ గారు దేశం కోసం తన తృణప్రాయంగా ప్రాణాలర్పించారని,జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తి ఆర్టికల్–370 ను రద్దు కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఘనత జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీకే దక్కుతుందని గుర్తుచేశారు.శ్యామ ప్రసాద్ బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370ని రద్దు చేయడంలో సఫలం అయ్యారన్నారు.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రజారంజికంగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలియజేశారు.భారత దేశాన్ని 2047 కి ప్రపంచంలోనే అత్యంత అగ్రగామి దేశంగా నిర్మించే దిశగా వికసిత భారత్ సంకల్ప సుపరిపాలన కోసం నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని కోలా ఆనంద్ వెల్లడించారు.కావున శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తూ...ప్రతి ఒక్కరూ దేశం కోసం,ధర్మం కోసం, హిందూత్వం కోసం కృషి చేయాలని కోలా ఆనంద్ కోరడమైనది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ,రాష్ట్ర మహిళామోర్చా సెక్రటరీ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్,ప్రజ్ఞశ్రీ,అధ్యక్షులు భార్గీతి వెంకటేష్,ఆర్ హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య,గరికిపాటి రమేష్, కోనేటి అయ్యప్ప,పుణ్యం డిల్లీ,ధర్మయ్య,కునాటి నాగరాజు,పుల్లయ్య నాయుడు, యతీష్,రవి ఆచారి,కుమార్ నాయుడు,రవి తేజ,నాగరాజు, గోపాల్, డిల్లీ,రాజనాల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కేసులో జగన్మోహన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవం...,

### వైయస్సార్సీపి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి.సుబ్రహ్మణ్యం రెడ్డి..,

కోట జూన్ 23 (శ్రీ చక్ర): మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇటీవల సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాలెం గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తున్న/ పర్యటిస్తున్న సమయంలో అక్కడ రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వ్యక్తి ఓ కారు ప్రమాదంలో మరణించారు.అదే రోజున గుంటూరు ఎస్పీ సింగయ్య జగన్ కాన్వాయ్ లో ఉన్న వేరే కారు కింద పడి దుర్మరణం చెందాడని కారు నెంబర్ తో సహా ప్రెస్ మీట్ లో వివరాలు ప్రకటించారు.తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్రలు చేసి ఆ వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు కింద పడి మరణించినట్లు వారి మీడియాలో ప్రచారం చేసి జగన్ పేరుని ౦2గా చేర్చి కేసు పెట్టారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రజాధరణను చూసి ఓర్వలేక జగన్ ని ఎదుర్కొనే ధైర్యం లేక కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి ఎలాగైనా జగన్మోహన్ రెడ్డి గారిని ఈ కేసులో ఇరికించాలని, జైలుకు పంపించాలని చూస్తుందని జగన్ ను రాజకీయాలకు, ప్రజలకు దూరం చేయాలని చూస్తుందని, కేసులో ౦2 గా చేర్చారని ఇది చాలా దుర్మార్గమని,్డి పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి పర్యటనకు మొదటినుంచి పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుపడ్డారని తర్వాత కండిషన్లతో కూడిన పర్మిషన్ ఇచ్చారని. ఈ పర్యటనలో ఒక మాజీ ముఖ్యమంత్రి వ్యక్తికి ఇవ్వాల్సినటువంటి కనీస సెక్యూరిటీ గానీ, కనీస జాగ్రత్తలు గానీ తీసుకోలేదని అందుకు ఉదాహరణగా జగన్మోహన్ రెడ్డి గార్ని మీదకి కార్యకర్తలు, ప్రజలు వస్తుంటే కూడా పోలీసులు పట్టించుకోలేదని కావాలంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూస్తే వాళ్లకి అర్థమవుతుందని తెలియజేశారు.



## మా పాఠశాలను విలీనం చేయవద్దు

**అధికారులను వేడుకుంటున్న గిరిజన కుటుంబాలు**




కోట జూన్ 23 (శ్రీ చక్ర): మా పాఠశాలను విలీనం చేయద్దు అని పలువురు గిరిజన కుటుంబాలు అధికారులను వేడుకుంటున్నారు.ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న పాఠశాలను తొలగించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందని గిరిజన కుటుంబాలు ఆందోళనలో ఉన్నారు.వివరాల్లోకెళితే కోట మండలం ఉత్తమ నెల్లూరు పంచాయతీ పరిధిలో ఉన్న మెయిన్ సెంటర్ లో ఉన్న ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ లో గత ఎన్నో సంవత్సరముల నుండి ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠశాల సమీపంలో ఉన్న గిరిజన, బిసి కులానికి చెందిన పలువురు విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులను ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న గమళ్లపాలెం ఎంపీయుపి స్కూలుకు బదిలీ చేస్తారని ఉపాధ్యాయులు చెప్తున్నారు.కావున ఉత్తమ నెల్లూరు మెయిన్ సెంటర్ లో ఉన్న పాఠశాలను విలీనం చేయకుండా మా పిల్లలను ఇక్కడే చదువుకునేలా చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.మేమంతా గిరిజన కుటుంబాలని కూలి పనులకు ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తామని, ఈలోపు మా పిల్లలను ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న గమళ్లపాలెం వెళ్లి చదువుకునే పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.అంతేకాకుండా అంత దూరం వెళ్లి తిరిగి వచ్చే సమయాల్లో నానా రకాల ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందని అధికారులకు తెలియజేశారు.ప్రస్తుతం ఉన్న ఎంపీ ఎలిమెంటరీ స్కూల్లో 30 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని గుర్తు చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎంపీ ఎలిమెంటరీ స్కూల్ ను విలీనం చేయకుండా చూడాలని స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ నెల్లూరు పంచాయతీ సర్పంచ్ దువ్వూరు శ్రీలక్ష్మి,దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, ఆకాష్ రెడ్డి,పలువురు గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం




కోట జూన్ 23 (శ్రీ చక్ర): కోట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కటారి.జయ జయ రావు అధ్యక్షతన సోమవారం రేషన్ డీలర్ లకు సమీక్ష సమావేశంలో నిర్వహించడం జరిగింది.రేషన్ సరుకుల సరఫరాపై 65 సంవత్సరాల వికలాంగులకు ప్రతినెల 5 తారీఖులోపు లబ్దిదారులు ఇంటికి వెళ్ళి సరుకుల పంపిణి చేయవలెనని తెలిపారు.అదేవిధంగా రేషన్ షాపుల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచవలేననియు,ధరల పట్టిక,షాపు పనిచేయు వేళలు,అధికారుల ఫోన్ నెంబరులు షాపు వద్ద ప్రదర్శించవలెనని అన్నారు.రేషన్ షాపుల వద్ద డీలర్లు అందరూ సమయాన్ని పాటించి రేషన్ దారులకు సరుకులును సకాలంలో అందజేయాలని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కటారి.జయ జయ రావు, డిప్యూటీ తాహాసిల్దార్ మల్లికార్జునరావు, సివిల్ సప్లై డిటి పఠాన్.అజంతల్లా ఖాన్,ఆర్ఐ ప్రసాద్,డీలర్లు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

**15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు**

టెలీఅవివ్,జూన్23(ఆర్ఎన్ఎ): ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్, ఎఫ్–14, ఎఫ్–5, ఏహెచ్–1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది.

## ఘనంగా శ్రీ విజయీంద్ర తీర్థుల ఆరాధన



మంత్రాలయం,జూలై 23,( శ్రీచక్ర ) : తమిళనాడు రాష్ట్రం, కుంభకోణం లో వెలసిన శ్రీ విజయీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు సోమవారం ఘ నంగా జరిగాయి. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిప తులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో, విజయీంద్ర తీర్థుల బృందా వనానికి విశేష పంచామృతా భిషేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ,మంగళహారతి ఇచ్చారు. భక్తులు ముందుగా విజయీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పీఠాధిపతులు ఫల పుష్ప మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి -ఏఐఎస్ఏఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్




మంత్రాలయం , జూన్ 23, (శ్రీచక్ర) : అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తామస్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రాలయం మండలంలోని అనేక పాఠశాలలో అధిక ఫీజుల వసూలు చేస్తూ జీవో నెంబర్ 1 విద్య హక్కు చట్టాన్ని కాలరాస్తూ పాఠశాలలో పుస్తకాలు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, అటువంటి పాఠశాలల పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలకు భవనాలు కాంపౌండ్ వాళ్ళు లేకపోయినా ప్రభుత్వం అనుమతులు ఎలా ఇస్తున్నారని అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడలన్నారు. అనంతరం మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరుణ ఆచారి , దివాకర్ ,భాష , వీరేష్ తదితరులు ఉన్నారు.

## పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీయయ్య బాల సదన్ ను తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూల్ లీగల్, జూన్ 23 (శ్రీచక్ర): న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పెద్దపాడులోని దామోదరం సంజీయయ్య బాల సదన్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి లీలా వెంకట శేషాద్రి సోమవారం తనిఖీ చేశారు. బాల సదన్ లోని పిల్లలకు అందిస్తున్న ఆహారం, ఆరోగ్య మరియు సంరక్షణ గురించి విద్యార్థులను అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో బాలల సంక్షేమంకొరకు,వారికిన్యాయ సహా యం అందించడం కోసంకమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు



కర్నూల్ లీగల్, జూన్ 23 (శ్రీచక్ర): మానసిక వికలాంగుల సంక్షేమం కోసం ఓూజఓ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. పెంచికలపాడులోని విశ్వ భారతి హాస్పిటల్ లోని మానసిక ఆరోగ్య విభాగాన్ని సోమవారం న్యాయమూర్తి తనిఖీ చేశారు.అనంతరం వార్డులోని మానసిక వికలాంగులను కలిసి వారితో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయపరమైన హక్కులు, వికలాంగుల ఆరోగ్య సంరక్షణ గురించి, వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి, సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**
**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలి**
**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



కర్నూలు, జూన్ 23 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, పశుసంవర్ధక శాఖ, డిఆర్డిఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి

**– కర్నూలు నగరంలో అట్టహాసంగా ఒలంపిక్ పరుగు**







కర్నూలు స్పోర్ట్స్, జూన్ 23 (శ్రీచక్ర) : ఒలంపిక్స్ ఇచ్చిన స్ఫూర్తితో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆధ్వర్యంలో పరుగును ప్రారంభించారు. రెండవ కేంద్రమైన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి. సునిల్ కుమార్ , జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. మూడవ కూడలి అయిన ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మెహబూబ్ భాష పరుగును ప్రారంభించారు. నాలుగవ ప్రాంతమైన బిర్లా గేట్ వద్ద ఉన్న ఖానా ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు పరుగు ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చిన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు వేటరన్ సంఘం కార్యాదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో పరుగున ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్ విహార్ కు చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడా జ్యోతులతో అతిథులు కర్నూల్ ఔట్ డోర్ స్టేడియం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15 సంవత్సరాలుగా కర్నూలు నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. క్రీడలకు కర్నూలు పట్టింది పేరు అని, ఒలింపిక్ పరుగు నిర్వహణ లో రాష్ట్రంలోనే కర్నూలు ప్రథమం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమని మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడ సాధనకు కేటాయిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం అంతర్ పాఠశాలల పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు దీప్తి , కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూలు బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాధ్ చౌదరి, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, స్కేటింగ్ సంఘం అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషూ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా తెక్వండొా ప్రతినిధులు వీరేశ్ బాబు, విజయ డైరీ మేనేజర్, పిఈటి లు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.


## శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి శ్రేణులు బిజెపి నేత సతీష్ రావు ఆధ్వర్యంలో బలిధాన్ దివాస్ కార్యక్రమం



రామచంద్రపురం, జూన్ 23( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ , బిజెపి నేత నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో బిజెపి కార్యకర్తలు,అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ "బలిదాన్ దివాస్" సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళువులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రావు మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయ వాదంతో కూడిన భావజా లానికి మార్గదర్శకుడు శ్యామాప్ర సాద్ ముఖర్జీ."ఏక్ దేశ్ మే దో విధాన్,దో ప్రధాన్, దో నిసాన్ నహీ చలేగా"అనేనినాదంతోదేశ ఏకత్వం కోసం తన ప్రాణాలను అర్పిం చిన మహనీయుడు ఆయన అని,దేశ సమగ్రత సమైక్యత కోసం పాటు పడిన త్యాగమూర్తి అని పేర్కొన్నా రు. హైందవ సంస్కృతి వికాసమే తన జీవన లక్ష్యంగా భావించిన ఆయన సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ తెలియజేసారు.

## మీకోసం కార్యక్రమంలో తొమ్మిది అర్జీలు.రామచంద్రపురం ఆర్డీవో అఖిల





రామచంద్రపురం, జూన్ 23 (శ్రీచక్ర) రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయ నందు జరిగిన మీకోసం కార్యక్రమంలో 09 అర్జీలు వచ్చినట్లు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తల్లికి వందనం పథకానికి రెండు ,రీ– సర్వే నందు భూమి తక్కువగా చూపించుచున్నారని, రెండు, వ్యవసాయ భూమిలోని మురుగు నీరు వెళ్ళకుండా చూచేలా చేయాలని ఒకటి, పంచాయితీ కి కట్టిన డిపాజిట్ అమౌంట్ ఇప్పించాలనీ మరోకటి, రైతులకు దారి మార్గము ఏర్పాటుచేయాలనిఒకటి, విధ్యా హక్కు చట్టం అమలు చేయాలనీ 01,సర్వే చేసి హద్దులు చూపించవలసినదిగా కోరుచూ మరోకటి ,మొత్తం తొమ్మిది ధరఖాస్తులు వివిధ సమస్యలపై స్వీకరించామని తెలియజేశారు.

## పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ ప్రత్యేక దృష్టి




వరదయ్యపాలెం,జూన్ 23(శ్రీచక్ర):బత్తలవల్లం పంచాయతీ పరిధిలోని రాచకండ్రిగ గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రతకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ తెలిపారు. గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, కూర్చునే ప్రదేశాల నుండి కాలువల వరకు శుభ్రంగా ఉంచేందుకు గ్రామస్థుల సహకారం అవసరమన్నారు. అహార్యమైన చెత్తను తొలగించి, క్రమం తప్పకుండా వ్యర్థాల పారుదల జరిగేలా పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేసినట్టు తెలిపారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, అందరూ సహకరించాలని యూసఫ్ ఖాన్ గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

## ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు...









వెల్దుర్తిజూన్23(శ్రీ చక్ర) : వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయినా నలుగురు విద్యార్థినిలు, కనీష్ ,సౌమ్య వీరిద్దరూ ఆర్కే వల్లి ట్రిబుల్ ఐటీకు మేఘన ,లావణ్య ,వీరిద్దరూ ఒంగోలు ట్రిబుల్ ఐటీ కు సెలెక్ట్ అయిన సందర్భంగా హెచ్ఎం చంద్రావతి ,విద్య కమిటీ చైర్మన్దాది పోగు రాజేష్ ,అలాగే టీచర్స్ అందరు సంతోషం వ్యక్తం చేశారు వీళ్ళునాలుగురు 2024,25పీఎంశ్రీజడ్పీహెచ్బాలికలఉన్నత పాఠశాల టాపర్స్గత2023,24విద్యా సంవత్సరానికి గాను ఇద్దరు విద్యార్థినీలు సెలెక్ట్ అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సంవత్సరం ట్రిబుల్ ఐటీ కి నలుగురు సెలెక్ట్ కావడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి శ్రేణులు,

ఎమ్మిగనూరు,జూన్ ,23 (శ్రీ చక్ర):– కర్నూల్ జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కలిసి కూటమి ప్రభుత్వంలో వైకాపా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. వారితో పాటు కర్నూల్ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, మహబూబ్ బేగ్, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ రైల్వే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి.





భీమవరం జూన్ 23( శ్రీచక్ర )జూలై 5న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను రాజీ చేయడం ద్వారా విజయవంతం చేయవలసిందిగా భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి . లక్ష్మి నారాయణ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసుల రాజీకి తీసుకోవలసిన చర్యలపై సోమవారం న్యాయమూర్తి లక్ష్మి నారాయణ అధ్యక్షతన పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ పోలీసు స్టేషన్ లో ఎన్ని రాజీపడదగ్గ కేసులు ఉన్నాయి, ఎన్ని కేసుల వరకూ రాజీ అవుతాయి అనే వివరాలను పోలీసు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ కాలం నుండి పెండింగ్ లో ఉన్న కేసుల రాజీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, 1వ అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీమతి పి.హనీష, 2వ అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీమతి ఎన్. జ్యోతి, బెంచ్ కోర్టు మేజిస్ట్రేట్ నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సుజాత, భీమవరం వన్ టౌన్, టూటౌన్, రూరల్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, భీమవరం వన్ టౌన్, టూటౌన్, రూరల్, ఎక్సైజ్, ఆకివీడు, ఉండి, కాళ్ళ, వీరవాసరం, పాలకోడేరు సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను అందరూ ప్రోత్సహించాలి.. ఎమ్మెల్యే పులపర్తి



భీమవరం ; జూన్ 23( శ్రీ చక్ర) ఆధునిక యుగంలో విద్య ప్రగతి పథంలో ఉందని, ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే మరింత రాణిస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో డిగ్రీలో ఉత్తమ ర్యాంక్ లు సాధించిన భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. బాలికలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, అత్యధిక మార్కులు సాధించి దూసుకుని పోతున్నారని, కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించడం గొప్ప విశేషమని, ప్రతిభ చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్శిటీ స్థాయిలో భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల 14 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని అన్నారు. అనంతరంవారికిసర్టిఫికెట్స్అందించిఅభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, వబిలిశెట్టిరామకృష్ణ,మైగపులగంగరాం, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత



భీమవరం జూన్ 23 శ్రీచక్ర బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని, ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని భీమవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ చీకటి వివేక్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భీమవరం 7 వార్డు కారుమూరి వీధిలోని తటవర్తి మంగయ్య గుప్తా అన్నపూర్ణ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం విద్య సామగ్రిని అందించారు. వివేక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం తోపాటు తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాలో రూ 15 వేలు అందిస్తూ కట్టుదిట్టమైన విద్య బోధన కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఎన్నో సౌకర్యాలను అందిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ లను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను విద్యకు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం 36 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించారు.

# పెళ్లయిన నెలకే.. భర్తను చంపించిన భార్య

**నువ్వంటే ఇష్టమని బతిమిలాడి వివాహం చేసుకున్న యువతి**
**అప్పటికే ఆమెకు ఓ బ్యాంకు ఉద్యోగితో సంబంధం**
**అతడే సుపారీ ఇచ్చి హత్య చేయించినట్టు సమాచారం**
**ఐదు రోజుల క్రితం గద్వాలలో అదృశ్యమైన తేజేశ్వర్**
**ఏపీలోని పాణ్యం వద్ద అతడి మృతదేహం లభ్యం**
**హత్యకు నిందితురాలు ఐశ్వర్య తల్లి సహకారం**
**పోలీసుల అదుపులో పలువురు నిందితులు**



గద్వాల, జూన్ 23 (శ్రీచక్ర): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'మేఘాలయ హనీమూన్ మర్డర్' తరహా ఘటన రాష్ట్రంలోని జోగుళాంబ గద్వాల జిల్లాలో వెలుగు చూసింది. నువ్వంటే నాకు ఇష్టమని కన్నీరు పెట్టుకుని ఓ యువకుడిని నమ్మించి పెళ్లి చేసుకున్న ఓ యువతి.. పెళ్లయిన నెలరోజులకే భర్తను హత్య చేయించింది. పెళ్లికి ముందే ఓ బ్యాంకు ఉద్యోగితో ఆమెకు ఉన్న సంబంధమే ఈ హత్యకు కారణంగా తెలుస్తోంది. సదరు బ్యాంకుఉద్యోగికొందరికి సుపారీఇచ్చినవవరుడిని హత్య చేయించగా.. ఐదురోజుల క్రితం గద్వాలలో అదృశ్యమైన నవవరుడు.. ఆదివారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్లోని పాణ్యం సమీపంలో శవమై కనిపించాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించి బాధిత కుటుంబసభ్యులు, స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్(32) ప్రైవేటు సర్వేయర్గా పని చేస్తున్నాడు. తేజేశ్వర్కు ఏపీలోని కర్నూలుకు చెందిన ఐశ్వర్యకు ఈ ఏడాది ఫిబ్రవరి 13న వివాహం నిశ్చయమైంది. పెళ్లికి ఐదు రోజులు ముందు ఐశ్వర్య కనిపించకుండా పోయింది. కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకుకు చెందిన ఉద్యోగితో ఆమెకు సంబంధం ఉందని, ఐశ్వర్య అతడి వద్దకే వెళ్లిపోయిందని అంతా అనుకున్నారు. అయితే, ఫిబ్రవరి 16న ఇంటికి తిరిగొచ్చిన ఐశ్వర్య.. తేజేశ్వర్తో ఫోన్లో మాట్లాడింది. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని, కట్నం ఇవ్వడానికి అమ్మ పడుతున్న ఇబ్బందిని చూసి తట్టుకోలేక స్నేహితురాలి ఇంటికి వెళ్లిపోయానని చెప్పింది. నువ్వంటే నాకు చాలా ఇష్టం..అంటూ విలపించింది. దీంతో ఐశ్వర్యను నమ్మిన తేజేశ్వర్ ఆమెను పెళ్లాడేందుకు అంగీకరించాడు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా ఒప్పించి మే18నఐశ్వర్యనుపెళ్లిచేసుకున్నాడు. ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా నిత్యం ఫోన్లో మాట్లాడుతుండడంతో పెళ్లయిన రెండో రోజు నుంచే ఇరువురి మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17న తేజేశ్వర్ అదృశ్యమవ్వగా.. అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆతర్వాత ఐదు రోజులకు,ఆదివారం ఉదయం ఏపీలోని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్ట జమ్మిలో తేజేశ్వర్ మృతదేహం పోలీసులకుదొరికింది. తేజేశ్వర్ కుటుంబసభ్యులు ఐశ్వర్యపై అనుమానం వ్యక్తం చేయగా... ఐశ్వర్య, ఆమె తల్లి సుజాతను పోలీసులు విచారించగా విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయి. తల్లీకూతుళ్లతో బ్యాంకు ఉద్యోగికి సంబంధం ఐశ్వర్య తల్లి సుజాత కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో స్వీపర్గా పని చేస్తుంది. అదే బ్యాంకుకు చెందిన సదరు ఉద్యోగితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని తెలిసింది. సదరు ఉద్యోగి క్రమంగా ఐశ్వర్యతోనూ సంబంధం పెట్టుకున్నట్టు సమాచారం. తేజేశ్వర్ను పెళ్లాడిన తర్వాత ఐశ్వర్య సదరు బ్యాంకు ఉద్యోగితో 2,000 సార్లు ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు కాల్ డేటాలో గుర్తించారు. ఈ క్రమంలో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న తేజేశ్వర్ ను హతమార్చాలని వారు నిర్ణయించుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. సర్వే పేరుతో పిలిపించి ప్రాణం తీశారు తేజేశ్వర్ను హత్య చేయించేందుకు ఆ బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇవ్వడమే కాక తన డ్రైవర్ను వారి వెంట పంపినట్టు తెలిసింది. ముందస్తు పథకం ప్రకారం.. కొంతమంది వ్యక్తులు జూన్ 17న తేజేశ్వర్ను కలిశారు. తాము 10 ఎకరాల పొలం కొంటున్నామని, దాన్ని సర్వే చేయాలని చెప్పి గద్వాలలో కారు ఎక్కించుకుని తీసుకెళ్లారు. కారులోనే తేజేశ్వర్పై కత్తులతో దాడి చేసి గొంతుకోసి చంపేసి మృతదేహాన్ని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్టు వద్ద పారవేశారు. హత్యకు ఐశ్వర్య తల్లి సుజాతకూడాసహకరించడం కొసమెరుపు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్యాంకు ఉద్యోగి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఇక, ఐశ్వర్య, సుజాతను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు.. తేజేశ్వర్ హత్యతో సంబంధం ఉన్న కొందరినికర్నూలుజిల్లాలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

# మట్టిరోడ్లను తలపిస్తున్నతారు రోడ్లు-జారి పడుతున్నప్రయాణికులు

**అంద్రంగి -అద్దంపల్లి రహదారిపై నల్లమట్టితో ప్రయాణికులు ఇక్కట్లు**
**రహదారుల చింద్రం విచ్చలవిడిగా తోలుకున్న మట్టి మాఫియా నిర్వాకమే**
**వర్షానికి బైకుల్లో మట్టి చేరి కదలిక ప్రయాణికులు పాట్లు**
**అంద్రంగి గ్రామాన్నే ఎంచుకున్న మట్టి మాఫియా**
**రహదారుల వెంబడి బారీగా మట్టి నిల్వలు**









కాజులూరు, జూన్ 23(శ్రీచక్ర)ఇటీవల మట్టి మాఫియా భారీ స్థాయిలో లారీలు, ట్రాక్టర్లతో విచ్చలవిడిగా తోలుకున్న మట్టి కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలుతో రహదారులు చిందర వందరంగా తయారై ప్రయాణికులు జారుపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో తారు రోడ్లు మట్టి రోడ్లుగా తయారై దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా కే .గంగవరం మండలం అద్దంపల్లి నుండి కాజులూరు మండలం అంద్రంగి వెళ్లే రహదారిపై నల్లమట్టి ట్రాక్టర్ల పైనుండి జారిపడటంతో ఈ రహదారి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది . దీంతో ద్విచక్ర వాహనదారులు ఈరహదారిపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ద్విచక్రవాహంతో వెళ్తుంటే రెండు చక్రాల్లో మట్టి చేరి అటు ఇటు కదలని పరిస్థితి ఏర్పడి రోడ్డుపైనే జారి పడిపోయి ప్రమాదాలు గురవుతున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో పలుచోట్ల మట్టి మాఫియా విచ్చలవిడిగా తోలకాలు జరిపినప్పటికీ ముఖ్యంగా కాజులూరు మండలం అంద్రంగి రెవెన్యూ పరిధిలో మాత్రం ఇటీవల భారీ స్థాయిలో మట్టి తోలకాలు ఓరేంజ్ లో జరిగాయి. దీంతో ఇక్కడ ఆంద్రంగి నుండి పెనుమళ్ళ ,అద్దంపల్లి నుండి అంద్రంగి,పెదపాటి గురువు మీదుగా అయితపూడి రహదారులపై మట్టితోలకాలు ద్వారా రోడ్లపై మట్టి పడిపోవడం నిర్లక్ష్యంగా వదిలేయడంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మరింతగా ఈ రహదారులు అద్వాన స్థితికి చేరుకుని ఈ రహదారులపై ప్రయాణించాలంటేనే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు గురవుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం రహదారిపై పడిన మట్టి కారణంగా ప్రయాణికులు జారిపోవడం గమనించిన మట్టి మాఫియా ట్రాక్టర్ ద్వారా బ్లేడ్ తో మట్టిని రోడ్డుపై నుంచి తొలగించారంటే ఏ స్థాయిలో ఇక్కడ రహదారిపై మట్టి ఉందో అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా ట్రాక్టర్లు ,లారీలతో పలు ప్రాంతాలకు తోలుకున్నంత తోలుకుని, మరికోందరు రహదారి వెంబడి ఎక్కడకక్కడ మట్టి నిల్వలు చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధించిన రెవెన్యూ వర్గాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజల సహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏప్రిల్ మే నెలలో వర్షాలు కారణంగా ఈసారి మట్టి మాఫియాకు అవకాశం లేదని భావించిన ప్రజలు జూన్ నెలలో మళ్లీ ఎండలు వేసవిని మించి పోవడంతో మట్టి మాఫియా దారులకు మంచి అవకాశం రావడంతో గత పది రోజులు నుండి నియోజకవర్గంలో విచ్చలవిడిగా మట్టి తోలకాలు జరిగాయి. వ్యవసాయానికి సంబంధించిన వెరక మట్టిని తొలగించే నెపంతో రైతులను అడ్డుపెట్టుకుని మట్టి మాఫియా తోలకాలు తోలుకొని భారీస్థాయిలో సొమ్ములు చేసుకుంటున్నారు. అలాగే కోటిపల్లి- కాకినాడ ప్రధాని రహదారిపై కూడా జగన్నాథగిరి ,పెద్దాపురప్పాడు, విజయ రాయుడుపాలెం, కాజులూరు, దుగ్గుదుర్రు, కుయ్యేరు ,కోలంక పల్లిపాలెం,తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అయితే ఈ మట్టి తోలకాలు స్థానికంగా కాకుండా ఇతర ప్రాంతాల నుండి మట్టి మాఫియా దారులు వలసలు వచ్చి భారీ స్థాయిలో తోలుకెళ్తున్నప్పటికీ అధికారులు సైతం మౌనం వహించడం , మైనింగ్ అధికారులు సైతం ఇంత జరుగుతున్నా కానరాకపోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖాధికారులు స్పందించి ఇకపై మట్టి మాఫియా దార్ల ఆగడాలకు కళ్లెం వేయాలని నియోజకవర్గ ప్రజలతోపాటు ముఖ్యంగా కాజులూరు మండలం అంద్రంగి గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు డా. ముఖర్జీ: -కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ





భీమవరం, జూన్ 23 శ్రీ చక్ర దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సోమవారం భీమవరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ పార్టీయే నేడు భారతీయ జనతా పార్టీగా అవతరించిందని, ఆయన ప్రాణత్యాగం వలనే కాశ్మీర్ భారత్లో అంతర్భాగంగా ఉందన్నారు. కాశ్మీర్ విషయంలో నాటి ప్రధాని నెహ్రూ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని, జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక జెండా ఉండటాన్ని నిరసిస్తూ ఆయన గళమెత్తారని గుర్తుచేశారు. కాశ్మీర్కు వెళ్ళిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దులోనే అక్రమంగా అరెస్టు చేయగా, అనుమానాస్పదంగా మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణంపై విచారణకు సైతం అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఒప్పుకోలేదని విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు చేయాలనే ఆయన డిమాండ్ను మోడీ ప్రభుత్వం నెరవేర్చిందని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో, ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి సాయి దుర్గరాజు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, భీమవరం పట్టణ తూర్పు, పడమర విభాగాల అధ్యక్షులు అడబాల శివ, వలిశెట్టి ప్రసాద్, మోహిద్దీన్ రాజు, శనగవరపు గోవర్ధన్, రమాదేవి, కొప్పర్తి విజయ్ కుమార్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాయలంలో ఘనంగా ముఖర్జీ వర్ధంతిరాయలంలోని గ్రామంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, మాజీ సర్పంచ్ రామచంద్రరావు (అబ్బులు), పత్తి హరి ఆలమూరు, మల్లికార్జున మురళీకృష్ణ, అడబాల శివ, ఒబిలిశెట్టి ప్రసాద్, పీతాని వెంకటేశ్వరరావు, రమాదేవి కొప్పర్తి విజయ్ కుమార్, దొడ్డిపట్ల శ్రీను, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం జూన్ 24 2025

# విద్యార్థి లక్ష్యాలను అందుకునేలా విద్యా బోధన ఉండాలి





భీమవరం జూన్ 23 శ్రీచక్ర విద్యార్థి స్పష్టమైన, :అనుకున్న లక్ష్యాలను అందుకునే విధంగా తయారు చేసే విధంగా విద్యారంగంలో విద్యాబోధన లో వినూత్న మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తమిళనాడు లోని మధురై త్యాగరాజర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, డీన్ అకాడ మిక్స్ డాక్టర్ ఎస్ భాస్కర్ అన్నారు. భీమవరం ఎన్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ ఇన్ ది రివైజ్ ఎన్ బీ ఏ టైర్ వన్ ఫ్రేమ్ వర్క్ పేరిట రెండు రోజులు పాటు నిర్వహించే వర్క్ షాప్ ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఈ విద్యా విధానంలో టీచింగ్ లెర్నింగ్ లో లక్ష్యాలు సాధించే దిశగా మార్పులు జరగాలని స్పష్టంగా పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా విద్యా బోధన ఉంటే విద్యార్థి మరిన్ని ఫలితాలు లక్ష్యాలు సాధించగలరని ఆయన నొక్కి చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు కూడా నూతన అంశాల అధ్యయనం చేసేందుకు ఇటువంటి వర్క్ షాప్ దోహదపడతాయని పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో కళాశాల అన్ని విభాగాలకు చెందిన అధ్యాపక బృందం పాల్గొంటున్నారు.

# ఈ నెల 25న భీమవంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రిక ఆవిష్కరణ



భీమవరం, జూన్,23: శ్రీ చక్ర ఈ నెల 25న భీమవంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ (ఉద్యోగ దిక్సూచి) గోడ పత్రికను కలెక్టరేట్ పీజీఅర్ఎస్ సమావేశం మందిరంబిలో సోమవారం డి ఆర్ ఒ మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని డిజేబుల్ పీపుల్ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్ )చే ఆర్ఆర్ డి ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, భీమవరంలో ఈ నెల 25 న ఉదయం 10 గంటలకు మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 13 ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలోఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని, వివిధ కంపెనీలలో మొత్తం 400 లకు పైగా ఉద్యోగావ కాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.కావున 18-35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.. ఈ సందర్భలో, స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్య అభివృద్ధి అధికారి పి. లోకమాన్ కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.లింక్ :https:// naipun yam.ap.gov.in/౯9441484162295020247765

# జగన్ ధైర్యం వెనుక అదేనా....

గుంటూరు, జూన్ 23, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో పడిందా? ఆయనపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది ఇప్పుడు కూటమి పార్టీలో పెద్దయెత్తున చర్చజరుగుతుంది.కొన్నేళ్లుగా జగన్ పై ఉన్న కేసులన్నీ పెండింగ్ లోనే ఉన్నాయని, కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని కూటమి పార్టీలో ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడుతున్నారు. మోదీ తనకు అనుకూలంగా ఉంటారన్న ధైర్యంతోనే జగన్ ఉన్నారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నిందితులను విచారించి చాలా రోజులయినప్పటికీ ఇప్పటికీ ముందడగు పోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ పురోగతి లేదు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న సీబీఐ అధికారులు కూడా దీనిపై పెద్దగా స్పందించడం లేదు. ఇక 2019లో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ పురోగతి లేదు. అసలు నిందితులని అనుమానిస్తున్న వారిని పట్టించుకోవడం లేదు. ఈ ఇప్పటికే ఈ కేసు సీబీఐ విచారణ ప్రారంభించి ఇన్నేళ్లవుతున్నా అంగుళం కదలకపోవడానికి కారణాలపై ముఖ్యంగా టీడీపీ నేతల్లోనే చర్చ మొదలయింది.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

**యువత సమస్యలపై వైఎస్సార్సీపీ యువత పోరు**
**జెసి కు వినతిపత్రాన్ని అందించిన వైఎస్సార్ సిపి నాయకులు**





భీమవరం జూన్ 23 (శ్రీచక్ర) చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఏడాదికాలంగా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని వైఎస్సార్ సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్ అన్నారు. వైఎస్సార్ సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ సిపి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విస్సాకోడేరు వంతెన నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఇంటికొక ఉద్యోగం అన్నారేగాని, ఇవ్వలేదని, ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని, ఒక్కో నిరుద్యోగికి రూ 3 వేల భృతి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయిలు రూ 7200 కోట్లు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు యువత సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు, కోడె యుగంధర్, కార్యదర్శి బలం శ్రీను, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సునీల్ వర్మ, జాయింట్ సెక్రటరీ రాజేశేఖర రెడ్డి, మానుకొండ ప్రదీప్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర్య, స్టూడెంట్ వింగ్ సెక్రటరీ రాహుల్, చందు, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షులు అభి వైఎస్సార్ సిపి యువజన విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి అభిమానం పొందాలి. ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..

**ఈవో పిఆర్ ఆర్ డి నామేశ్వరరావ్వు**
**వీడ్కోలు సభలో ఎంపిడిఓ ఎన్.ఎం. గంగాధర్**





భీమవరం: జూన్ 23 శ్రీ చక్రమండల పరిషత్ లో పనిచేసినట్లుగానే బదిలీ అయిన ప్రాంతంలో కూడా పనిచేసి అందరి అభిమానం పొందాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భీమవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నూకల మురళి గంగాధర్ రావు కోరారు.భీమవరం ఈవో పిఆర్ ఆర్ డి గా పనిచేసిన జెవి నామేశ్వరరావు బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లా నందిగామ మండల పరిషత్ కు డిప్యూటీ ఎండిఓగా బదిలీ అయిన సందర్భంగా సోమవారం సాయంత్రం భీమవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో జేవీనామేశ్వరరావుకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన ఎంపిడిఓ మురళి గంగాధర్ మాట్లాడుతూ నామేశ్వరరావు అందరితో కలిసిమెలిసి పని చేసే వారని గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేసేవారన్నారు. ఏవో నిమ్మల రమేష్ నాయుడు, కార్యదర్శులు దుర్గాప్రసాద్, శ్యామ్, పార్వతి, శ్వేత తదితరులు మాట్లాడుతూ నామేశ్వరరావు ఎక్కడికి వెళ్లినా సమాచారం ముందుగా అందించే వారని అజాతశత్రువుగా ఉంటూ కార్యదర్శులకు అందరికీ సలహాలు ఇస్తూ సమస్యల పరిష్కారానికి సూచనలు చేసేవారని భీమవరంలో అందరి అభిమానాన్ని చూరగొన్నరని నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. శాలువాలతో పూలమాలలతో ఆయనను సత్కరించారు. ఈసందర్భంగా నామేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ పెద్దగా ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూ సహకరించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళీ గంగాధర్ రావుకు, కార్యదర్శులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్కార సభలో రాయలం గ్రామ కార్యదర్శి పద్మాజీరావు, సాయి, రమాలీల ,పార్వతి ప్రకాష్ ,భవాని తదితర కార్యదర్శులు , మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

# మానవీయ దృక్పథంతో అర్జీల పరిష్కారం అత్యంత నాణ్యతతో చేపట్టాలి

**ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతోపాటు, సమస్యను ఓర్పుతో వినాలిజాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**





భీమవరం జూన్ 23 శ్రీ చక్ర. సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు,గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డితో కలసి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు సంబంధించి అర్జీలు పరిష్కారంకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతీ అర్జీకి చక్కని పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆడిటింగు చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని నిర్ణీత సమయం లోపుగానే పరిష్కరించా లన్నారు. అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను తప్పక వివరించాలన్నారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ఆన్లైన్ తో పాటు తప్పనిసరిగా డైరీలో కూడా నమోదు చేసుకోవాలని, త్వరితగతిన పరిష్కారంకు అవకాశం కలుగుతుం దన్నారు. ప్రతి అర్జీ పరిష్కారంలో నాణ్యత కనబరచాలని, అర్జీలు రీఓపెన్ లేకుండా అధికారులు అత్యంత శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 274 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి ఏ భీమవరం నరసయ్య అగ్ర హారం, 5 వార్డు, పార్క్ వీధి వాస్తవ్యులు అర్జీని సమర్పిస్తూ,ఈ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్డుపై నిలిచి పోతోందని దానివల్ల దోమలు బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. పలు పర్యాయాలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని,రోడ్డు నిర్మించి డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరారు. ఏఅత్తిలి మండలం, ఈడూరు గ్రామానికి చెందిన ఘంటసాయిబాబు అర్జీ సమర్పిస్తూ తనకు 60 సంవత్సరాలని,షుగర్ వ్యాధి వ్యాధి వల్ల డాక్టర్లు తన ఎడమకాలి వేళ్ళు తొలగించారని, తాను తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసుకుంటూనన్నారు. అనారోగ్యముతో నడవలేకపోతున్నానని దయచేసి తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఏగణపవరం మండలం చిలకంపాడు వాస్తవ్యులు బొడ్డుపల్లి దుర్గాభవాని అర్జీని సమర్పిస్తూ, నా భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఒక కుమారుడు ఉన్నాడని, తనని, తన కుమారుడను భర్త కుటుంబ సభ్యులు ఇంటి నుంచి గెంటవేశారని, పెద్దల మధ్య సమస్య పెట్టిన పరిష్కారం కాలేదన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదన్నారు. నాకు, నా బిడ్డకు నా అత్త ఇంటి వద్ద నీడ కల్పించాలని కోరారు. ఏఉండి మండలం ఉనుదుర్రు గ్రామస్తులు, న్యాయవాది గొర్రు ముచ్చు సుందర కుమార్ అర్జీ సమర్పిస్తూ, గ్రామం ఎస్సీ పేటలో పంచాయతీ చెరువు ఉందని, దీనికి నీరు వెళ్ళు ఇరిగేషన్ కాలువ ప్రక్కన ఆర్ అండ్ రోడ్డు ఆక్రమించి మధ్యలో ఇల్లు నిర్మించుకున్నారని, ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు పైపులు చెరువుకు వెళ్లే కాలువలో పెట్టారన్నారు. దీనివల్ల చెరువు కలుషితమై పశువులు కూడా త్రాగడానికి పనికిరాకుండా పోయిందని, సుమారు 200 కుటుంబాలు ఈ చెరువు పై ద్వారా ఆధారపడి ఉన్నాయని, కావున కాలువ సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి, వ్యర్థాల పైపులను కాలువలో పెట్టకుండా నిషేధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఏమొగల్తూరు మండలం కొత్తపాలెం గ్రామస్తులు చెన్ను వరలక్ష్మి అర్జీ సమర్పిస్తూ, తనకు శేరేపాలెం గ్రామంలో 42 సెంట్లు భూమి ఉందని, గ్రామ సభలో ఆన్లైన్ చేయమని ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేన్నారు. బ్యాంకు ఋణం కొరకు సంప్రదించగా ముందుగా భూమి ఆన్లైన్ చేయించుకోవాలని సూచించారన్నారు. కావున తన భూమిని ఆన్లైన్ చేయించి, పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. వేణుగోపాల్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్. వెంకటేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీత భాయి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్ర రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు విస్తృతం చేయాలి: డా చప్పిడి .స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





రామచంద్రపురం, జూన్ 23( శ్రీచక్ర)కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవము క్లబ్ అధ్యక్షులు, ఎస్.ఎల్.సి.సి మెంబెర్ అలై మద్దా వికాష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై. డా. చప్పిడి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు, విశిష్ట అతిథులుగా కాకినాడ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మాసుమేను గంగయ్య, సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2025 26 సంవత్సరానికి గాను స్వాతి హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ గా అలై మద్దా వికాష్, కార్యదర్శి గా అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి గా అలై కొత్త మెహెర్ శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా కొనతాల నా[redacted]చ్ గణేష్, పి ఆర్ ఓ గా దాసరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పూర్వపు గవర్నర్ అలై కొవ్వూరి మునిరెడ్డి నూతన కార్యవర్గ విధి విధానాలను తెలియజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ యొక్క ప్రాముఖ్యతను సభ్యులకు తెలియజేసి క్లబ్ సేవలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ గత సంవత్సరం 15 లక్షల రూపాయల విలువైన మెడికల్ క్యాంపులను నిర్వహించిందని అలాగే ఈ సంవత్సరం కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ ను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. విశిష్ట అతిథి మాసుమేను గంగయ్య మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగిందని సమావేశం చూసిన తర్వాత అలయన్స్ ఫ్యామిలీలో చేరడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు .అలాగే ఈ సంవత్సరం తన వంతుగా ప్రజలకు క్లబ్ ద్వారా సేవలందిస్తానని తెలియజేశారు. వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో 106 సేవలకు అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు రావడం జరిగిందని ఈ అవార్డు రావడానికి స్వాతి హెల్పింగ్ హాండ్స్ చేసిన సేవలు కూడా సహాయ పడ్డాయని ఈ సంవత్సరం స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేస్తూ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డును మన జిల్లాకు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ పేరును మరింత ఉన్నత స్థాయిలో నిలబెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ అలై పెంకే శివకుమార్, డీసిటీ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, డిసి అలై కాకరపల్లి శ్రీనివాస్, జెడ్ సీలు అలై బాలా త్రిపుర సుందరి, అలై దొడ్డి వీరేంద్ర, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ అలై దుర్గా సుభద్ర, గార్ అలై కె లక్ష్మీ నాగేంద్ర, సౌత్ మల్టిపుల్ కోఆర్డినేటర్ అలై కే సతీష్,అలై డా. సన్యాసిపాత్రుడు, అలై గాలి రవికృష్ణ, యోగా గురువు పెంకే లోవరాజు, భరత్,అలై గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్


## అతను టీమిండియా కోహినూర్.. కపిల్ దేవ్ కంటే గొప్ప బౌలర్




టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై మాజీ క్రికెటర్లు గౌతమ్ గంభీర్, దినేశ్ కార్తీక్‌లు ప్రశంసల జల్లు కురిపించారు. బుమ్రా టీమిండియా కొహినూర్ అని దినేశ్ కార్తీక్ కొనియాడితే.. కపిల్ దేవ్ కంటే గొప్ప బౌలర్ అని ప్రశంసించాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా(5/83) ఐదు వికెట్లతో ఒంటరి పోరాటం చేశాడు. ఇతర బౌలర్ల నుంచి సరైన సహకారం లేకున్నా.. పిచ్ ఫ్లాట్‌గా ఉన్నా తనదైన బౌలింగ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లను వణికించాడు. భారత ఫీల్డర్లు ఐదు క్యాచ్‌లు వదిలేసినా.. బుమ్రా ఐదు వికెట్లతో టీమిండియాను ఆదుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా బౌలింగ్‌పై దినేశ్ కార్తీక్, రవి శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రవి శాస్త్రి మాట్లాడుతూ.. భారత్ క్రికెట్ చరిత్రలోనే బుమ్రా గొప్ప బౌలరని, కపిల్ కంటే మెరుగైన పేసర్ అని అభిప్రాయపడ్డాడు. 'టీమిండియా గ్రేటేస్ట్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. నేను కపిల్ దేవ్‌తో కలిసి ఆడాను. కానీ బుమ్రా భిన్నమైన బౌలర్. ప్రత్యర్థి ఎవరైనా.. పిచ్ ఎలా ఉన్నా.. ఫార్మాట్ ఏదైనా బుమ్రా సత్తా చాటుతాడు. నేను చూసిన వారిల్లో బ్యాటర్ బ్యాటింగ్ తగ్గట్లు బౌలింగ్ చేసి వికెట్ తీయడంలో మాల్కమ్ మార్షల్ అత్యుత్తమమైనవాడు. బుమ్రా కూడా అతనికి ఏమాత్రం తీసిపోడు. కొత్త బంతితో బుమ్రా స్వింగ్ చేస్తే.. అతన్ని ఆడటం ఏ బ్యాటర్‌కైనా కష్టమే. ముఖ్యంగా అతని వినూత్నమైన యాక్షన్.. లేట్ రిలీజ్ బ్యాటర్లను ఇబ్బంది పెడుతాయి.'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు. మూడు ఫార్మాట్లలో బుమ్రా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు చేశాడని దినేశ్ కార్తీక్ కొనియాడాడు. 'బుమ్రా టీమిండియా కోహినూర్. మూడు ఫార్మాట్లలో అతను ఎంత కీలకమో జనాలకు తెలుసు. ఫార్మాట్ ఏదైనా.. బంతి మరేదైనా అతను సత్తా చాటుతాడు. అన్నిటి కంటే ముఖ్యంగా బుమ్రా ముందుగానే బ్యాటర్ మనసును చదివేస్తాడు. తర్వాత ఏ షాట్ ఆడబోతున్నాడో గ్రహించి అందుకు అనుగుణంగా బంతులు సంధిస్తాడు. టెస్ట్ క్రికెట్‌లో 200కు పైగా వికెట్లు తీసుకున్న బౌలర్లందరి కన్నా బుమ్రాకే మంచి యావరేజ్ ఉంది. అతను ఎంత ప్రత్యేకమో ఈ గణంకాలే చెబుతాయి.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 465 పరుగులకు ఆలౌటైంది. దాంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. మూడో రోజు ఆట ముగిసే సమయానికి 23.5 ఓవర్లలో 2 వికెట్లకు 90 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్(47 బ్యాటింగ్)తో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్(6 బ్యాటింగ్) ఉన్నాడు.


## 3 రోజులు.. 6 క్యాచ్‌లు .. టీమిండియా ఖాతాలో చెత్త రికార్డు!

హెడింగ్లీలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు ఫీల్డింగ్ చాలా పేలవంగా ఉంది. ముఖ్యంగా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అనేక క్యాచ్‌లను వదిలేశాడు. దీని వల్ల టీమిండియాపై ఒత్తిడి పెరిగింది. మ్యాచ్ మూడో రోజు టీ విరామం వరకు భారత్ ఆరు క్యాచ్‌లను వదిలేసింది. ఫీల్డింగ్ పరంగా గత ఐదేళ్లలో ఇదే అత్యంత చెత్త ప్రదర్శన కావడం గమనార్హం. భారత్ మూడో రోజు టీ సమయానికి 6 క్యాచ్‌లను వదిలేసింది. ఇది ఐదేళ్లలో అత్యంత పేలవమైన ప్రదర్శన. 2019 తర్వాత ఒక టెస్ట్ మ్యాచ్‌లోని మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 5 లేదా అంతకంటే ఎక్కువ క్యాచ్‌లను వదిలేయడం ఇదే మొదటిసారి. యశస్వి జైస్వాల్ మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. అయితే ఫీల్డింగ్‌లో యశస్వి జైస్వాల్ ప్రదర్శన నిరాశపరిచింది. యశస్వి స్లిప్‌లో మూడు క్యాచ్‌లను వదిలేశాడు. ఈ మూడు కూడా జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనే కావడం గమనార్హం. నిజానికి, ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఒకటి కాదు, మూడు కీలక క్యాచ్‌లను జారవిడిచాడు. ఈ మూడు క్యాచ్‌లను యశస్వి జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనే వదిలేశాడు. మొదటి క్యాచ్‌ను యశస్వి బెన్ డకెట్ 15 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వదిలేశాడు. ఆ తర్వాత డకెట్ తన ఇన్నింగ్స్‌లో మరో 47 పరుగులు జోడించాడు. రెండో క్యాచ్‌ను యశస్వి ఓలీ పోప్ 60 పరుగుల వద్ద వదిలేశాడు. ఆ తర్వాత పోప్ సెంచరీ సాధించగలిగాడు. యశస్వి హ్యారీ బ్రూక్‌కు 83 పరుగుల వద్ద కూడా లైఫ్ ఇచ్చాడు. బ్రూక్ తన ఖాతాలో 16 పరుగులు జోడించగలిగాడు. యశస్వి వదిలేసిన మూడు క్యాచ్‌ల కారణంగా ఇంగ్లాండ్ అదనంగా 109 పరుగులు చేయగలిగింది. యశస్వి ఈ 3 క్యాచ్‌లను పట్టుకుని ఉంటే టీమిండియాకు మంచి ఆధిక్యం లభించేది. జస్‌ప్రీత్ బుమ్రా ముందుగా నవ్వుతూ ఉన్నా, బ్రూక్ క్యాచ్ జారవిడువబడిన తర్వాత అతను తన నిరాశను దాచుకోలేకపోయాడు. మొత్తం మీద, భారత్ ఆరు క్యాచ్‌లను వదిలేసింది. వాటిలో నాలుగు బుమ్రా బౌలింగ్‌లో ఉన్నాయి. రవీంద్ర జడేజా, రిషబ్ పంత్ కూడా ఒక్కో క్యాచ్‌ను వదిలేశారు. యశస్వి జైస్వాల్ పేలవమైన ఫీల్డింగ్‌ను చూసి అభిమానులు ప్రశ్నలు లేవనెత్తారు. ఇన్ని తప్పుల తర్వాత కూడా అతడిని స్లిప్‌లో ఎందుకు ఉంచుతున్నారని ప్రజలు అడిగారు. రెండో సెషన్ చివరి నాటికి యశస్వి జైస్వాల్ ఆత్మవిశ్వాసం తగ్గింది. ఆసక్తికరంగా, ఆదివారం ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ స్లిప్‌లో క్యాచ్‌లు పట్టుకోవడానికి సాధన చేస్తూ కనిపించాడు. కానీ అతని ఫీల్డింగ్ వైఫల్యాలు సాంకేతికం కంటే మానసికంగానే ఎక్కువగా ఉన్నాయి. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మాట్లాడుతూ.. భారత్ క్యాచ్‌లు పట్టుకుని ఉంటే సుమారు 150 పరుగుల ఆధిక్యం లభించి ఉండేదని అన్నాడు. చివరికి, జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ మిగిలిన బ్యాట్స్‌మెన్‌లను ఔట్ చేయడంలో భారత్‌కు సహాయం చేశాడు. ఇంగ్లాండ్ జట్టు 465 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు కేవలం 6 పరుగుల ఆధిక్యం లభించింది. లీడ్స్ మైదానంలో టీమిండియా ఫీల్డింగ్ చాలా పేలవంగా కనిపించింది. భారత ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేయడమే కాకుండా చాలా మిస్‌ఫీల్డ్‌లు కూడా చేశారు. క్రికెట్ ఆటలో క్యాచ్‌లు పడితే మ్యాచ్‌లు గెలుస్తారని అంటారు. ఇప్పుడు భారత ఫీల్డర్లు ఇంగ్లాండ్‌ను వారి స్వదేశంలో ఓడించాలంటే, తమ ఫీల్డింగ్‌ను మెరుగుపరచుకోవాలి. ఇంగ్లాండ్ గడ్డపై అడుగు పెట్టిన వెంటనే టీమిండియా ఈ బలహీనత మొదటి ఇన్నింగ్స్‌లోనే స్పష్టంగా బయటపడింది.

## టీమిండియా కొంపముంచిన నోబాల్!

క్రికెట్‌లో నోబాల్ అతిపెద్ద నేరం. అనేక మ్యాచ్‌ల్లో నోబాల్ కారణంగా మ్యాచ్ ఫలితాలు తారుమారయ్యాయి. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లోనూ ఒక్క నోబాల్ టీమిండియా కొంపముంచింది. జస్‌ప్రీత్ బుమ్రా వేసిన ఈ నోబాల్ మ్యాచ్‌కే టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. బుమ్రా వేసిన నోబాల్‌తో డకౌటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న హ్యారీ బ్రూక్.. ఏకంగా 99 పరుగులతో ఇంగ్లండ్ జట్టును ఆదుకున్నాడు. రెండో రోజు ఆట చివరి ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. బుమ్రా వేసిన ఈ ఓవర్ నాలుగో బంతికి హ్యారీ బ్రూక్.. మిడ్ వికెట్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఈ క్యాచ్‌ను సిరాజ్ అద్భుతంగా అందుకున్నాడు. దాంతో బ్రూక్ డకౌట్‌గా పెవిలియన్ బాట పట్టాడు. కానీ అంపైర్ ఆ బంతిని నోబాల్‌గా ప్రకటించడంతో బ్రూక్.. తిరిగి క్రీజులోకి వచ్చాడు. ఈ ఓవర్‌లో బుమ్రా మూడు నోబాల్స్ వేయడం విశేషం. ఈ అవకాశంతో మూడో రోజు ఆటలో చెలరేగిన బ్రూక్.. వన్డే తరహా బ్యాటింగ్‌తో భారత బౌలర్లను చెడుగుడు ఆడాడు. 112 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 99 పరుగులు చేశాడు. సెంచరీ ముంగిట ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో క్యాచ్ ఔటయ్యాడు. బెన్ స్టోక్స్‌తో ఐదో వికెట్‌కు 51 పరుగులు జోడించిన బ్రూక్.. జేమీ స్మిత్‌తో కలిసి 6వ వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యం అందించాడు. బ్రైడన్ కార్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 49 పరుగులు జోడించాడు. బుమ్రా నోబాల్ వేయకుండా ఉంటే.. బ్రూక్ డకౌటయ్యేవాడు. అప్పుడు ఇంగ్లండ్ 400 లోపే ఆలౌటై భారత్‌కు భారీ ఆధిక్యం లభించేది. ఇంగ్లండ్ టెయిలెండర్స్ విలువైన పరుగులు చేస్తుండటంతో తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులకు ఆలౌటైంది. ఓలీ పోప్(106) సెంచరీతో రాణించగా.. హ్యారీ బ్రూక్(99) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. జేమీ స్మిత్(40) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/83) ఐదు వికెట్లు తీయగా.. ప్రసిద్ కృష్ణ(3/128) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్(2/122) రెండు వికెట్లు తీసాడు. భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం మాత్రమే లభించింది. చెత్త ఫీల్డింగ్ కూడా టీమిండియాకు నష్టం చేసిందిఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్..తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులకు ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(101), శుభ్‌మన్ గిల్(147), రిషభ్ పంత్(134) సెంచరీలతో రాణించారు.

## ఎన్నో సెంచరీలు మిస్సయ్యాను: సౌరవ్ గంగూలీ



కోల్‌కతా: టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని వివరించారు. తన కెరీర్‌లో ఎన్నో సెంచరీలను చేసే అవకాశాలను మిస్ అయినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ క్రికెట్‌లో గంగూలీ 38 సెంచరీలు చేశారు. కానీ మరికొన్ని సెంచరీలు చేసే అవకాశాన్ని కోల్పోయినట్లు తెలిపారు. ఎడమ చేతి బ్యాటర్ గంగూలీ.. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 18575 రన్స్ చేశారు. అతను 311 వన్డేలు, 113 టెస్టులు ఆడారు. అయితే వీటిల్లో పలు సందర్భాల్లో సెంచరీలు చేసే అవకాశాన్ని చేజార్చుకున్నట్లు చెప్పారు. మీరేదైనా విషయం గురించి చింతిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ గంగూలీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నో సెంచరీలు మిస్సయ్యానని, వాస్తవానికి మరిన్ని సెంచరీలు చేయాల్సి ఉందని, ఎన్నోసార్లు 90, 80 రన్స్ స్కోర్ చేసినట్లు తెలిపారు. క్రికెట్ గణాంకాల ప్రకారం సుమారు 30 సార్లు సెంచరీకి చేరువలో గంగూలీ ఔటైనట్లు తెలుస్తోంది. ఒకవేళ గంగూలీ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీలుగా మలిస్తే, అప్పుడు అతను 50 సెంచరీల మైలురాయిని దాటేవాడు. ఒంటరిగా ఉన్న సమయంలో.. బ్యాటింగ్ వీడియోలను చూస్తుంటానని, తన భార్య సారా లండన్‌లో ఉంటుందని, ఆమెకు దూరంగా ఉన్న సమయంలో ఆ వీడియోలు చూస్తానని, యూట్యూబ్‌కు వెళ్లి వీడియోలు చూస్తానని, 70ల్లో ఔట్ అవ్వగానే .. సెంచరీ చేయాల్సి ఉండే అన్న భావన వస్తుందన్నాడు. కానీ గతాన్ని మార్చలేమన్నారు. వన్డేల్లో గంగూలీ మొత్తం 72 హాఫ్ సెంచరీలు చేశారు. ఇక టెస్టుల్లో 35 అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్‌గా కొన్ని సందర్భాల్లో కీలకమైన ఆటగాళ్లను డ్రాప్ చేయడం పెద్ద సమస్య అన్నారు. పరిస్థితులకు తగినట్లు ఆ నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చేదని, అనిల్ కుంబ్లే గొప్ప బౌలర్ కానీ, పరిస్థితుల వల్ల అతన్ని పలుమార్లు తప్పించాల్సి వచ్చిందన్నారు. తనకు ఆస్ట్రేలియా ఫేవరేట్ ప్రత్యర్థి జట్టు అని, గ్లెన్ మెక్‌గ్రాత్ చాలా ప్రమాదకర బౌలర్ అన్నారు.

## బెంగళూరు తొక్కిసలాట.. ఐపీఎల్ విజయోత్సవాలపై బీసీసీఐ కఠిన నిబంధనలు



బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఐపీఎల్ విజేతలు సెలబ్రేషన్స్‌కు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను రూపొందించింది. ఈ విషయాన్ని బోర్డు సెక్రెటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. తొక్కిసలాట ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోందని వెల్లడించారు.

## బుమ్రా కీలక వ్యాఖ్యలు.. సంబరాల్లో ఫ్యాన్స్




లీడ్స్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో టీం ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చెలరేగిపోయాడు. 24.4 ఓవర్లు వేసిన బుమ్రా 83 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు పడగొడట్టాడు. మిగితా బౌలర్ల అంతగా రాణించలేదు. దీంతో జట్టులో బుమ్రా ఉండటం ఎంతో అవసరమో స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఈ సిరీస్‌కి ముందు బుమ్ర కొన్ని మ్యాచులకు మాత్రమే అందుబాటులో ఉంటాడని వార్తలు వినిపించాయి. దీంతో బుమ్రా ఫ్యాన్స్ నిరాశ చెందారు. బుమ్రా లేని పక్షంలో భారత బౌలింగ్ యూనిట్ బలహీన పడుతుందని వారి అభిప్రాయపడ్డారు. అయితే తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల హాల్ సాధించిన తర్వాత బుమ్రా మీడియాతో మాట్లాడుతూ ఈ సిరీస్‌లో మూడు కంటే ఎక్కువ మ్యాచుల్లో ఆడే విధంగా సూచన చేశాడు. "భారత్ కంటే ఇక్కడ చల్లటి వాతావరణం ఉంది.. నేను ఉల్లాసంగా ఉన్నాను కాబట్టి మంచి విషయాలు జరుగుతాయని ఆశిస్తున్నా" అని బుమ్రా అన్నాడు. దీంతో అతను ఈ సిరీస్‌లో ఎక్కువ మ్యాచులు ఆడుతాడని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## వేలంలో అన్‌సోల్డ్.. పృథ్వీ షా కీలక నిర్ణయం!

పేలవ ఫామ్, ఫిట్‌నెస్ సమస్యలతో ప్రొఫెషనల్ క్రికెట్‌కు దూరమైన టీమిండియా వెటరన్ బ్యాటర్ పృథ్వీ షా కీలక నిర్ణయం తీసుకున్నాడు. ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వడంపై ఫోకస్ పెట్టిన పృథ్వీ షా.. అందులో భాగంగా దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడాలని నిర్ణయించుకున్నాడు. అప్‌కమింగ్ దేశవాళీ సీజన్‌లో మరో జట్టు తరఫున బరిలోకి దిగాలని భావిస్తున్నాడు. ఇప్పటికే అతను ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ)ని కోరినట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. పృథ్వీ షా ఎన్ఓసీ కోసం దరఖాస్తు చేసుకున్నాడని, త్వరలోనే తుది నిర్ణయం వెల్లడిస్తామని ముంబై క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు తెలిపినట్లు తమ కథనంలో రాసుకొచ్చింది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల జట్ల నుంచి పృథ్వీ షాకు ఆఫర్ వచ్చినట్లు కూడా ప్రస్తావించింది. 2018 అండర్ 19 ప్రపంచకప్‌తో భారత జట్టులోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. మరో సెహ్వాగ్ అవుతాడని విమర్శకుల ప్రశంసలు అందుకున్న పృథ్వీ షా.. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. తన సారథ్యంలో అండర్ 19 ప్రపంచకప్ ఆడిన శుభ్‌మన్ గిల్.. టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా ఎదిగాడు. అర్ష్‌దీప్ సింగ్ ప్రధాన పేసర్‌గా మారాడు. కానీ పృథ్వీ షా.. చిన్న వయసులోనే వచ్చిన డబ్బుతో ఆటను పక్కనపెట్టాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు క్రమశిక్షణ లేమితో ఆటకు దూరమయ్యాడు. తన తప్పిదం తెలుసుకొని ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టిన పృథ్వీ షా.. టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ అతన్ని గాయాలు వెంటాడాయి. దేశవాళీ క్రికెట్‌లోనూ ముంబై జట్టులో పోటీ ఎక్కువవ్వడంతో పృథ్వీ షాకు అవకాశం లేకుండా పోయింది. గతేడాది విజయ్‌హజారే ట్రోఫీకి అతన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ ఎంపిక చేయలేదు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పృథ్వీ షా సెలెక్టర్లపై సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.'ఓరి దేవుడా.. నేను ఇంకేం చేయాలి. 65 ఇన్నింగ్స్‌లు.. 3399 పరుగులు.. 55.7 సగటు.. స్ట్రైక్‌రేట్ 126 నమోదు చేసినా.. నా ఎంపికకుఇవి సరిపోలేదు. అయినా నీ(దేవుడి)పై నా నమ్మకం సడలదు.

# కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!



కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచింది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్దక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచింది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచింది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచింది. గుండె సమస్యలు, హైబీపీ ఉన్నవారు సైతం వైద్యుల సూచనలతోనే వినియోగించాలి. ఇక, రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు.. టైపా యిడ్ వంటివి వచ్చిన వారు సైతం కోడి గుడ్డు తినే విషయంలో వైద్యుల సూచన తీసుకోవాలి.

# డయాబెటిస్ ఉందా? ఈ దుంప కూరల జోలికి అసలే వెళ్లొద్దు!

డయాబెటిస్.. అత్యంత ప్రమాదకరమైన దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బాధితులు ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డయాబెటిస్ ఉన్నవారు ముఖ్యంగా ఆహారంలో కార్బోహైడ్రేట్ లను తీసుకోకుండా చూసుకోవాలి. ముఖ్యంగా షుగర్ బాధితులు దుంప కూరగాయలను తినకుండా ఉంటేనే మంచిదని చెప్తారు. అధిక గ్లైసెమిక్ కలిగి ఉండటం వలన దుంప కూరగాయలను నివారించమని డైటీషియన్స్ సూచిస్తున్నారు. డయాబెటిస్ బారిన పడితే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది కాబట్టి దుంప కూరలను తినకుండా ఉంటేనే మంచిది అనే సూచన. మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి పనికివస్తుందని చెప్పవచ్చు. దుంప కూరగాయలలో ఉన్న సాధారణ కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెరను వేగంగా పెంచవచ్చు. ధాన్యాలు మరియు పప్పుదినుసులలో ఉండే కార్బోహైడ్రేట్లు శక్తిని నిదానంగా విడుదల చేయటం వలన ఇది



మధుమేహం వచ్చిన వారికి ఒక మంచి ఎంపికగా చెప్పవచ్చు. దుంప కూరగాయలతో ఈ ముప్పు ముఖ్యంగా దుంప కూరలైన బంగాళాదుంపలు, బీట్ రూట్, క్యారెట్, చిలగడ దుంప వంటి దుంప కూరగాయలలో అధిక పిండి పదార్థం ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను బాగా పెంచుతుంది. దుంప కూరగాయలలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ బాధితులకు అసలే మంచిది కాదు. అంతేకాదు వీటిలో ఉంటె సహజ చెక్కరలు కూడా మన రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను పెంచటం కోసం బాగా పని చేస్తాయి. డయాబెటిస్ బాధితులు ఆహారం విషయంలో జాగ్రత్త పోషకాహార నిపుణులు అందుకే దుంప కూరలు డయాబెటిస్ రోగులకు మంచిది కాదని, ఆకుకూరలు మరియు బ్రోకోలీ వంటి వాటిని, డయాబెటిస్ బాధితులు ఎంచుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.సమతుల్య ఆహారం మధుమేహాన్ని నిర్వహించడానికి కీలకంగా చెప్పబడుతుంది. ఇది స్థిరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడే తక్కువ గ్లైసెమిక్ ఆహారాలను కలిగి ఉండాలి. డయాబెటిస్ ఉంటే వీటికి దూరంగా ఉండటం బెస్ట్ కార్బోహైడ్రేట్స్ తీసుకునే పరిమాణాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మెరుగైన మధుమేహ నిర్వహణకు సహాయపడుతుంది అనే చెప్పటం నిర్వివాదాంశం. దుంప ఆహారాలు సులభంగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ త్వరగా విడుదల అవుతుంది. అందుకే దుంప ఆహారాలకు మధుమేహం బారిన పడిన వారు దూరంగా ఉండటమే మంచిది.

# ఈ ఒక్క పానీయంతో మీకు సూపర్ ఆరోగ్యం!



మన శరీరాన్ని చల్లబరిచి, మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే పానీయాలలో మజ్జిగ ఒకటి. మజ్జిగ ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. మజ్జిగ మన శరీరంలో నిర్జలీకరణ ని నివారిస్తుంది. ప్రతిరోజు మజ్జిగ తాగడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. మజ్జిగలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా మరియు లాక్టిక్ ఆమ్లం జీర్ణక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. మజ్జిగతో ఆరోగ్య ప్రయోజనాలు మజ్జిగ మన జీవక్రియను పెంచుతాయి. క్రమం తప్పకుండా పేగు కదలికలకు ప్రోత్సాహాన్ని ఇస్తాయి. మజ్జిగ మలబద్ధకాన్ని, కడుపులో తిప్పడం వంటి లక్షణాలను బాగా తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారు మజ్జిగను ఒక మంచి ఎంపికగా చేసుకోవచ్చు. మన బరువును నియంత్రించడానికి కూడా మంచిగా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. మజ్జిగతో డీ హైడ్రేషన్ కు చెక్ మజ్జిగలో నీరు మరియు పొటాషియం అంటే ఎలక్ట్రోలైట్ లు ఉండడం వల్ల ఇవి శరీరంలోని నీటి సమతుల్యతను కాపాడటానికి దోహదం చేస్తాయి. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్ కాకుండా మజ్జిగ కాపాడుతుంది. మజ్జిగలో రిబోఫ్లేవిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇది ఇందులో ఉండే అమైనో ఆమ్లాలను నియంత్రిస్తుంది. మజ్జిగ రోజంతా మనల్ని చురుగ్గా ఉండేలా చేస్తుంది. మజ్జిగతో కాలేయ ఆరోగ్యం మజ్జిగలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మజ్జిగ క్యాల్షియం మరియు విటమిన్ డి లకు మంచి మూలం కావడంతో ఎముకలకు మంచి బలాన్ని ఇస్తుంది. మజ్జిగ కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాలేయం యొక్క మరమ్మతుకు పునరుత్పత్తికి మజ్జిగ సహాయపడుతుంది. మజ్జిగలోని ప్రోబయోటిక్స్ శరీరంలోని హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. మజ్జిగతో పేగు ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం మజ్జిగ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కడుపులో మంటను తగ్గించి గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. మజ్జిగ వేడి వాతావరణంలో శరీరాన్ని రిఫ్రెష్ చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరిచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

# లివర్ ను కాపాడుకోండి.. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి

మన శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవం. లివర్ మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన శరీరం నుంచి విషపదార్థాలను తొలగించి శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో లివర్ ది కీలకమైన పాత్ర. అటువంటి లివర్ మన శరీరాన్ని శుభ్రపరిచి, మన కొవ్వులను, చక్కెరలను నియంత్రించి మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంచే సీజనల్ పండ్లు లివర్ ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అటువంటి లివర్ పనితీరును మెరుగుపరుచుకోవడానికి, లివర్ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా సీజనల్ పండ్లు లివర్ ఫంక్షన్ ను మరింత సమర్థవంతంగా జరిగేలా చేస్తాయి. సీజనల్ పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండి మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. సిట్రస్ పండ్లు ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో సిట్రస్ పండ్లు ఒకటి. సిట్రస్ పండ్లు లివర్ కు అద్భుతమైనవి గా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో సహాయపడతాయి. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లు లివర్ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మాత్రమే కాకుండా బెర్రీలు కూడా లివర్ కు ఎంతగానో ఉ



పయోగపడతాయి. బెర్రీలు, యాపిల్స్ బ్లూ బెర్రీలు, క్రాన్ బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్ లతో నిండి ఉండి లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక ద్రాక్ష పండ్లు కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. యాపిల్స్ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాపిల్స్ లో పెక్టిన్ ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మన లివర్ ఫంక్షన్ కు మద్దతు నిస్తుంది కివీలు,బొప్పాయి కివి పండ్లు, బొప్పాయి పండ్లు లివర్ యొక్క పనితీరును మరింత మెరుగు పరుస్తాయి. కాలేయం యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. కాలేయ ఆరోగ్యం కోసం ఈ పండ్లను తినడంతో పాటు ఈ పండ్లను స్మూతీలు లేదా జ్యూస్‌లలో కూడా తీసుకోవచ్చు. వాటి పోషక విలువను నిలుపుకోవడానికి వాటిని తాజాగా తినడం చాలా మంచిది. సీజనల్ పండ్లతో లివర్ ఆరోగ్యం మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చుకోవడం లివర్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉన్న తాజా పండ్లను ఎంపిక చేసుకుని తినడం ద్వారా, మీరు మీ శరీరం యొక్క డిటాక్సిఫికేషన్ ప్రక్రియలను మెరుగుపరచవచ్చు. ఫలితంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# మనిషికి ఒక గంట నిద్ర తక్కువైతే దాన్ని కవర్ చేయడానికి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..?


మన జీవితంలో ఒత్తిడి, పనిభారం, వినోదం వంటి అనేక కారణాల వల్ల నిద్ర వేళలు తప్పడం, తగినంత నిద్ర లేకపోవడం సర్వసాధారణం. అయితే, కేవలం ఒక గంట నిద్ర తక్కువైతే కూడా దాని ప్రభావం శరీరంపై పడుతుంది. ఈ ఒక గంట నిద్ర లేమిని పూర్తిగా భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు,



నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకు ఇంత సమయం పడుతుంది? నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడం మాత్రమే కాదు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి వంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరం. మనం నిద్రపోయినప్పుడు, మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, కొత్త సమాచారాన్ని నిక్షిప్తం చేస్తుంది. కేవలం ఒక గంట నిద్ర తగ్గినా, ఈ ప్రక్రియలు సరిగా జరగక, చిన్నపాటి "నిద్ర అప్పు" నోబెల్ ప్రైజ్ కు మద్దతిచ్చిన 24 గంటల్లోనే.. !" ఈ అప్పును తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదు. మెదడు ,శరీర కణాలు తమ సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుంది. అందుకే, ఒక రాత్రి నిద్ర తక్కువైతే, మరుసటి రోజు మీరు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. నిద్ర అప్పును ఎలా తగ్గించుకోవాలి? ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యం. వారాంతాల్లో కూడా ఈ షెడ్యూల్‌ను పాటిస్తే నిద్ర అప్పు పేరుకుపోకుండా ఉంటుంది.పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోండి. ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండండి.మధ్యాహ్నం 20 నిమిషాల పవర్ నాప్ తీసుకోవడం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. అయితే, ఎక్కువసేపు లేదా సాయంత్రం వేళల్లో కునుకు తీయకుండా చూసుకోండి.సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్ తీసుకోవడం నిద్రకు భంగం కలిగిస్తుంది.ఒక గంట నిద్ర లేమి చిన్న విషయంగా అనిపించినా, దాని ప్రభావం మన ఆరోగ్యంపై, రోజువారీ పనితీరుపై గణనీయంగా ఉంటుంది. అందుకే నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం.

# గుండెకు ఆరోగ్యాన్నిచ్చే సీజనల్ ఫ్రూట్స్ ఇవే!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు ఎంతో ముఖ్యమైనవి. మనదేశంలో ప్రతి సీజన్లోనూ సీజన్ కు తగ్గట్టుగా కొన్ని పండ్లు వస్తాయి. ప్రతి ఒక్క సీజనల్ ఫ్రూట్ ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలతో ఉంటాయి. ఈ పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడంలో సహాయపడుతుంది. మామిడి పండు వేసవి కాలంలో వచ్చే మామిడిపండు మంచి పోషకాలతో ఉండే సీజనల్ ఫ్రూట్. మామిడిపండు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మామిడిపండ్లు మార్చి నుండి జూన్ వరకు లభిస్తాయి. మామిడి పండ్లు విటమిన్ ం , అ లతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. మామిడిపండ్లలో గుండెను నష్టం నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ పండు శీతాకాలంలో వచ్చే దానిమ్మ పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి.దానిమ్మలు సెప్టెంబర్ నుండి ఫిబ్రవరి వరకు లభిస్తాయి. ఇవి పాలీఫినాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఈ సమ్మేళనాలు రక్తపోటును తగ్గించడం తో పాటుగా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. దానిమ్మలను క్రమం తప్పకుండా తినడం గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జామ పండు జామ పండు ప్రస్తుతం సంవత్సరం అంతా మనకు లభిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఎక్కువగా కాసే జామకాయలలో ఫైబర్ మరియు విటమిన్ అ అధికంగా ఉంటాయి.




# నిర్మాతగా రామ్ పోతినేని..!



హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుంటారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ -3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది. అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్ గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.



# మహేష్ బాబు రివ్యూ : ఆ సినిమా నవ్విస్తూ, ఏడిపించింది



బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్ తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రివ్యూవర్స్ నుంచి మిశ్రమ స్పందన దక్కించుకున్న ఈ సినిమాకు కమర్షియల్‌గా డీసెంట్ ఓపెనింగ్స్ దక్కినట్లు సమాచారం అందుతోంది. మెల్ల మెల్లగా ఈ సినిమా ప్రేక్షకులకు ఎక్కుతుందని, తప్పకుండా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద లాంగ్ రన్‌లో సాలిడ్ కలెక్షన్స్‌ను రాబడుతుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆమీర్ ఖాన్ చేసిన ఈ ప్రయత్నంను పలువురు స్టార్స్ అభినందిస్తున్నారు. సమాజంలో ఉన్న ఒక వర్గం పిల్లల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వారికి దక్కాల్సిన ప్రేమ, చదువు వారికి దక్కడం లేదు. అలాంటి వారి నేపథ్యంలో ఈ సినిమాను ఆమీర్ ఖాన్ చేయడం జరిగింది. ఈ కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీలో ఆమీర్ ఖాన్‌కు జోడీగా జెనీలియా నటించిన విషయం తెల్సిందే. సినిమాకు ఆర్ ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించారు. ఆమీర్ ఖాన్ స్వయంగా ఈ సినిమాను నిర్మించిన నేపథ్యంలో అంచనాలు భారీగా పెరిగాయి. అందుకు తగ్గట్లుగానే సినిమా ఉందనే టాక్ వచ్చింది. దశాబ్ద కాలంగా ఆమీర్ ఖాన్ కమర్షియల్ హిట్ అందుకోలేక పోయాడు. ఈ సినిమాతో ఆ లోటు తీరుతుందని ఆమీర్ ఖాన్ ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూశారు. సినిమాకు వస్తున్న రిపోర్ట్స్ విషయంలో ఆమీర్ ఖాన్ సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన సన్నిహితులు సోషల్ మీడియాలో ఆ విషయాన్ని గురించి పోస్ట్ చేస్తూ తమ సంతోషాన్ని పంచుకుంటున్నారు. తాజాగా ఈ సినిమాపై టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్పందించారు. ఇలాంటి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలకు మహేష్ బాబు మద్దతు ఖచ్చితంగా ఉంటుంది. ఆ విషయం మరోసారి నిరూపితం అయ్యింది. ఆయన ఈ సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం, ఇలాంటి మంచి కంటెంట్‌ను జనాలు చూడాలి అనే ఉద్దేశంతో సినిమాకు రివ్యూ ఇచ్చారు. సినిమాకు ఆయన ఇచ్చిన రివ్యూ తెలుగు మీడియాలో బాగా పబ్లిసిటీ అయ్యి, సినిమాకు భారీగా పబ్లిసిటీ తెచ్చి పెట్టడం ఖాయం. దాంతో సినిమాకు మంచి వసూళ్లు నమోదు అవుతాయి అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు చాలా అరుదుగా మాత్రమే తాను చూసిన సినిమాల గురించి సోషల్ మీడియాలో స్పందిస్తూ ఉంటాడు... సితారే జమీన్ పర్ సినిమా అద్భుతంగా ఉంది. ఆమీర్ ఖాన్ గారి గత క్లాసిక్ సినిమాల తరహాలోనే ఈ సినిమా కూడా చక్కగా ఉంది. ఆయన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమా మిమ్ములను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. మిమ్ములను ఈ సినిమా నవ్వించడంతో పాటు ఏడిపిస్తుంది. అంతే కాకుండా మీకు తెలియకుండానే చప్పట్లు కొట్టిస్తుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా సినిమా ఉంటుందని అన్నట్లుగా మహేష్ బాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మహేష్ బాబు ట్వీట్ కచ్చితంగా సినిమాకు అదనపు రెవిన్యూ తీసుకు వస్తుందని అంతా భావిస్తున్నారు. మహేష్ బాబు ఈ సినిమాను సమర్థించడం, రివ్యూ ఇవ్వడంపై అంతా కూడా అభినందనలు తెలియజేస్తున్నారు.

# హీరో, హీరోయిన్‌ల పారితోషికం వ్యత్యాసం.. కీర్తి సురేష్ కామెంట్స్!

: సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా ప్రతి చోట ఆడవారి కంటే మగవారికి పారితోషికం/జీతం ఎక్కువగా ఉంటుంది. అన్ని చోట్ల ఆడవారు చేసే పనికి పారితోషికం అనేది తక్కువగానే ఉంటుంది. మగవారితో సమానంగా పని చేస్తున్నప్పటికీ తమకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి ఆడవారు కొందరు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఇక సినిమా ఇండస్ట్రీలో హాలీవుడ్ నుంచి మొదలుకుని అన్ని భాషల సినిమా ఇండస్ట్రీలో కూడా హీరోలదే ఆదిపత్యం అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోలకు కోటాను కోట్ల పారితోషికం అందుతూ ఉంటే, హీరోయిన్స్ మాత్రం అందులో పది నుంచి ఇరవై శాతం పారితోషికం మాత్రమే అందుకోవడం ప్రతి భాష ఇండస్ట్రీలోనూ జరుగుతుంది. ఇటీవల సమంత తన సినిమా శుభం ప్రమోషన్‌లో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాము నిర్మించిన శుభం సినిమా లో నటించిన ప్రతి ఒక్కరికి సమాన వేతనం ఇచ్చినట్లు పేర్కొంది. ఆడ, మగ అనే తేడా లేకుండా నటీ నటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికాలు ఇచ్చినట్లు పేర్కొంది. ఇండస్ట్రీలో ఉన్న ఈ వ్యత్యాసంను తగ్గించాల్సిన అవసరం ఉందని, హీరోయిన్స్‌కు వారి కష్టంకు తగ్గట్లుగా పారితోషికం ఇవ్వాల్సిందే అన్నట్లుగా సమంత అభిప్రాయం వ్యక్తం చేసింది. సమంత చేసిన ఆ వ్యాఖ్యల తర్వాత సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ మొదలు అయింది. చాలా మంది హీరోయిన్స్ ఈ విషయం గురించి స్పందించారు, కొందరు ఇంటర్వ్యూల్లో ఈ విషయం గురించి స్పందిస్తున్నారు. తాజాగా మహానటి ఫేం కీర్తి సురేష్ సైతం ఈ విషయం గురించి స్పందించింది. ఇన్నాళ్లు సమాన వేతనం గురించి మౌనంగా ఉంటూ వచ్చిన కీర్తి సురేష్ తన వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా మాట్లాడుతూ.. హీరోల స్థాయిలో హీరోయిన్స్‌కి కూడా ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించే సామర్థ్యం ఉంటే, వారికి ఆ క్రేజ్, సత్తా ఉంటే కచ్చితంగా హీరోల స్థాయిలో పారితోషికం ఇచ్చి తీరాల్సిందే అంటూ కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. హీరోయిన్స్‌ల్లో చాలా మంది ప్రేక్షకులను థియేటర్స్‌కి రప్పించగల సామర్థ్యంను కలిగి ఉన్నారు. కానీ వారు కూడా పారితోషికం చాలా తక్కువ తీసుకుంటున్నారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటున్న హీరోలు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ఉన్నారు. హీరోయిన్స్ మాత్రం కనీసం 10 కోట్ల పారితోషికం అందుకునే పరిస్థితి లేదు. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తం మీద రూ.10 కోట్లు, అంతకు మించి పారితోషికం తీసుకునే హీరోయిన్స్ కనీసం 10 మంది కూడా ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. చిన్న హీరోలు, కొత్తగా ఎంట్రీ ఇచ్చిన హీరోలు సైతం ఒకటి రెండు హిట్స్ పడగానే రూ.10 నుంచి పాతిక కోట్ల పారితోషికం తీసుకుంటూ ఉన్నారు.




# సూర్య – వెంకీ.. సర్ ప్రైజ్ ఏమిటంటే..



తమిళ స్టార్ హీరో సూర్య, తెలుగు యువ దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'సూర్య 46' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఈ సినిమాకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్య ఇటీవల జై భీమ్, రెట్రో వంటి సినిమాలతో తన పెర్ఫామెన్స్‌కు మంచి మార్కులు కొట్టేశాడు. ఇప్పుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ డిఫరెంట్ డ్రామాలో కనిపించనున్నాడు. గతంలో వెంకీ తీసిన 'సార్' వంటి ఎమోషనల్ స్క్రిప్ట్‌లకు సూర్య వంటి నటుడి పెర్ఫామెన్స్ తోడైతే.. సినిమా స్థాయే మరో లెవెల్ లో ఉంటుందని అంచనా. ఈ కాంబినేషన్‌పై కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్ ప్రేక్షకుల్లోనూ భారీ ఆసక్తి నెలకొంది. ఇప్పుడిది మరింత హైప్‌ను సృష్టిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో సూర్య పాత్ర రెండు కోణాలతో ఉంటుంది. ఒకవైపు ఓ పాజిటివ్ యాంగిల్ చూపించగా.. మరోవైపు నెగిటివ్ షేడ్స్ కనిపించనున్నాయట. ప్రత్యేకమైన లుక్‌తో వెంకీ అట్లూరి సూర్యను డిజైన్ చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం ఓ యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇదే యాక్షన్ బ్లాక్ సినిమాకే హైలైట్ గా నిలవబోతోందట. సూర్య అభిమానులకు ఇది పక్కా విజువల్ ట్రీట్ కానుంది. ఇప్పటికే మ్యూజిక్ పనులు స్టార్ట్ చేశాడు. వెంకీ అట్లూరి సినిమాలకు జీవీ సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఈ సినిమాకి కూడా మాస్ అండ్ ఎమోషనల్ ట్రాక్స్‌ను సిద్ధం

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**